


కథ

# జై

పాపికొండల్లోంచి పాకుతూ చలికి గడ్డ కట్టుకుపోయిన నీలం కొండచిలువలా ఉంది గోదావరి. కాలవాహినిలో కొంత సేపు ఆత్మల్లా చలిస్తూ కార్తీకంలో నదిలోకి వదిలే అరటి దీపాలు కనుమరుగై పోయాయి. గోదావరి చివరికంటా అంత చలిలోనూ జనం అటూ ఇటూ బారులు తీరి నుంచుని మెల్లిగా ఇళ్లకి బయలు

తల్లావఝ్ఝల పతంజలి శాస్త్రి

దేరారు. చలితోపాటు వాళ్ల శరీరాలు, హృదయాలూ ఆయన్ని చూడగానే ఝుల్లుమన్నాయి. ఎవరికీ నమ్మశక్యం కాకుండా ఉంది. కొంచెం నల్లగా, చేతిలో కర్రా, భుజాల మీద అంగవస్త్రం, నెత్తి మీద ఒక గుడ్డా, వేగంగా నడుస్తూ అందరికీ చేతులు జోడిస్తూ వెళ్లిపోతున్న వ్యక్తి గాంధీజీ అనిగాని ప్రపంచాన్ని విస్మయ పరిచిన ప్రజానాయకుడనీ నమ్మడానికి వీల్లేకుండా ఉంది. గాంధీజీ ఉదయమే గోదావరి గట్టు ఆ చివర నుంచీ ఈ చివరి వరకూ నడిచి బసకి వెళ్లిపోయారు.



తల వెనక్కి వాల్చి రెండు చేతులూ పక్క మీద ఆనించి మఠం వేసుక్కూచున్నారు గాంధీజీ. కింద రోడ్డు మీద కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు, చిన్నలు, పెద్దలూ ఇంటి ముందు గుంపుగా వున్నారు. మధ్యలో అప్పుడప్పుడు 'గాంధీజీకి జై' పైకి వినబడుతోంది. కళ్లు మూసుకుని ఆ రోజు, మర్నాటి కార్యక్రమాల్ని వింటూ చివరికి 'ఠీక్ హై' అన్నారాయన. ఆ రోజు సీతానగరం వెళ్లాలి.

''తెలుగు పేపర్లలో ఏవుంది?'' అన్నారు బాపు.

రాజమహేంద్రవరం చుట్టుపక్కల కలరా వ్యాపించింది. గ్రామాల్లో మరణాలు జరుగుతున్నాయని పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. శ్రద్ధగా విన్నారు గాంధీజీ. పది నిమిషాల తరువాత రెండు ఉత్తరాలు రాసి పక్కన పెట్టి, రామచంద్రరావు గార్ని గ్రామాల్లో వైద్య సేవల గురించి అడిగేరు. విని, పెదవి విరిచారాయన.

గాంధీజీ అడిగారు ''ఎంత దూరం ఆ గ్రామాలు?''


''మనకి దగ్గరగా, రోడ్డు సౌకర్యం ఉన్నవి కోరుకొండ దగ్గర. పది పదకొండు మైళ్లు ఉంటుంది''

''అచ్ఛా నాలాంటి యువకుడికి పెద్ద దూరం కాదు'' అన్నారు బాపు.

* * *

అడవి అంచున ఉన్న గ్రామం అది. మైలు దూరంలో వాచిపోయిన పెద్ద చూపుడు వేలు లాగా కోరుకొండ. గ్రామం అవతల వర్షాలకి పొంగు లెత్తే కొండవాగు వంపుకి ఇసక సరిహద్దు. వాగు దాటి ఎర్రటి పిండిలాంటి రోడ్డు గ్రామానికీ వాగుకీ కట్టిన ఎర్రతాడులా వుంటుంది. గ్రామం అంతా సన్నకారు రైతులు. ఉదయం పదకొండు దాటింది. రోడ్డు ఊరి రావిచెట్టూ రచ్చబండ దాటి చిన్న ఒంపు తిరిగి ఊళ్ళోకొస్తుంది. ఊరి మొదట్లోనే రెండు గదుల పెంకుటిల్లు చాలాకాలంగా స్కూలుగా నడుస్తోంది. రెండు సమీప గ్రామాల నుంచి కూడా అరడజను మంది విద్యార్థులు వర్షాకాలం, పొలం పనులున్న సమయంలో తప్ప ఏడాదికి కనీసం నాలుగు నెలలు స్కూలుకి వచ్చి వెళుతుంటారు. వీళ్లందర్నీ ఎవరి తాటాకు చదర మీద వాళ్లనే కూర్చోబెట్టి నర్సింహమూర్తిగారు పాఠాలు చెబుతుంటారు. ఆయనదీ ఆ ఊరు కాదు. కొంతగాలి వల్ల కొంత పిక్క సత్తువ వల్లా సైకిలు మీద వచ్చి వెళుతుంటాడాయన.

నాలుగు లెక్కలు, రెండు వేమన పద్యాలు బోర్డు మీద రాసి కాళ్లు రెండు కిటికీలో పడేసి మళ్లీ పేపరు తిరగేశారాయన. మామూలుగానే నిశ్శబ్దంగా ఉండే ఊరుని ఆ



రోజు మరీ అంతవరకూ ఏడిచి ఏడిచి ఆపేసిన తరువాతి నిశ్శబ్దం ఆవరించింది. శీతువులో తెల్లదెయ్యంలా కలరా ఆ గ్రామాన్ని వణికించింది. స్కూల్లో విద్యార్థులు పలచబడి పోయారు. అతికష్టం మీద నాలుగురోజులకొకసారి పేపరు దొరుకుతుందాయనికి. కోరుకొండ సంతకి వెళ్లి నిన్ననే నర్సింహమూర్తి పత్రిక సంపాయించి పిసినారితనంగా చదువుకుంటున్నారు. నిజానికాయన చదువుతున్న పత్రిక మీద ధ్యాస ఉండడం లేదు. పత్రిక మీంచి కిటికీలోంచి బయటికి చూశారు మాష్టారు. నిన్న సాయంకాలం బూడిదైపోయిన మూడు మృతదేహాల దుర్గంధం ఊరంతా వ్యాపించి వదలడం లేదు. ఊళ్లో ఒకటే నుయ్యి. అది పూర్తిగా ఇంతవరకూ ఎండిపోలేదు. కానీ సంక్రాంతి వెళ్లిన దగ్గర్నుంచే ఊట తగ్గిపోతుంది. దాని కడుపు తొలిచి పూడిక తీసి చాలా కాలమైంది. పోయిన వాళ్లలో స్కూలికొచ్చే కుర్రవాడున్నాడు. వాడు పెద్దయి నర్సింహమూర్తిలా బెత్తం పట్టుకునే మాష్టారై, నెలకి కనీసం పదిహేను రూపాయలు తెచ్చుకోవాలనేవాడు బులినాయుడు. మిగతా ఇద్దరూ స్కూలు వయసు రాని పిల్లలు. గాంధీజీ పేరు ఊళ్లో ఎంతమందికి తెలుసు? మనసులో లెక్కవేశాడాయన. పేరు చెప్పగానే గుర్తుపట్టేవాళ్లు అయిదుగురుంటారు. చెప్తే ఓహో అనేవాళ్లు ఇంకాసిని మంది ఉంటారు. ప్రపంచం యావత్తూ మహనీయుడనుకునే వ్యక్తి ఇక్కడ అపరిచితుడు. పత్రిక నాలుగో పుట మళ్లీ తెరిచేడాయన. ఆ పుట కింది భాగంలో వార్త మరోసారి చదివేరు మాష్టారు.

''...బాపు రాజమహేంద్రవరం చేరుకున్నారు. పురజనులు, పురప్రముఖులు యావన్మందీ నగరానికి విచ్చేసిన అహింసామూర్తి, అపర గౌతమబుద్ధుని దర్శనం చేసుకుని కనులారా చూసి మనసారా సహస్ర నమస్కారములు సమర్పించుకొనుచున్నారు. సీతానగర ప్రజల అదృష్టమేమియో బాపూజీ ఆ గ్రామమును మహాసతి కస్తూరిబా సంచరించిన పుణ్యస్థలమును దర్శించగోరుచున్నారు''

రాజమహేంద్రవరం దూరప్రపంచం కిందనే లెక్క. గాంధీజీ దర్శనం సామాన్య విషయం కాదు. ఆయనకి వెంటనే రాజమహేంద్రవరం వెళ్లాలనిపించింది. రావిచెట్టు అవతల నుంచి ఎర్రటి మేఘాలు లేపుకుంటూ టూరింగు కారు కనిపించింది. నర్సింహమూర్తిగారు ఉలిక్కిపడి కళ్లు నులుముకుని చూశారు. గ్రామానికి మొదటిసారిగా రెండెడ్ల బండి కాని వాహనం ఒకటి వచ్చింది. దుమ్ము కారు చుట్టూ స్థిమితపడుతోంది. ఒక్క అంగలో గుమ్మంలోంచి బయటపడ్డారు మేష్టారు.

అప్పటికే ముగ్గురు వ్యక్తులు ముక్కుకి కండువా అడ్డుపెట్టుకుని దిగి నుంచుని ఉన్నారు.

''నమస్కారం..తమరు''

''నా పేరు రామచంద్రరావు. ఈయన ఈశ్వర్రావు గారు. వారు ఉత్తరాది వారు, పేరు కేశవలాల్''

''అయ్.. నన్ను పాలగుమ్మి నర్సింహమూర్తి అంటారండి. ఇక్కడ టీచరుగా పనిచేస్తున్నాను''

పరిచయాలు పూర్తవకుండానే ఊళ్లోంచి నలుగురైదుగురు కారు వైపు బయలుదేరారు. ఎందుకో కారు డ్రైవరు రెండుసార్లు హారన్ మోగించాడు. ఈ కొత్త శబ్దం దరిదాపు గ్రామం అంతా వినిపించింది.

''మాష్టారు, మీరూ, ఈ గ్రామం ఎంతో పుణ్యం చేసుకున్నారు''

''అంటే..''

''మీరు టీచరు గదా! పత్రికలు చూసేవుంటారు. గాంధీజీ మహేంద్రవరాన బస చేసి వున్నారు. ఈ ప్రాంతంలో కలరా వ్యాపించిందని చెప్పేం. చాలా బాధపడ్డారు బాపూజీ. ఒకసారి మీ ఊరు వచ్చి, మిమ్మల్ని పలకరించి వెడితేగాని కుదరదని పట్టుపట్టాం. గాంధీజీ ఒప్పుకున్నారు. దగ్గిరగా ఉన్న ఊరు ఇదే. ఏమంటారు? బాపూజీ మీ ఊరొస్తున్నారు''

సమాచార ప్రభావం ఎంతగా ఉంటుందోనని నిశితంగా చూస్తున్నారు ఆగంతకులు. అప్పటికో అరడజను మంది పోగయ్యేరు. దూరంగా మరికొంత మంది వస్తూ కనిపించారు. మేష్టారికి మాట పడిపోయింది.

''నమ్మకంగా లేదా? గాంధీజీ స్వయంగా మీ ఊరు వస్తున్నారు. అది చెప్పడానికి మేం వచ్చాం''

''ఆఁ!'' అనగలిగారు నర్సింహమూర్తిగారు. ఆశ్చర్యంతో, ఆనందంతో. చుట్టూరా చేరిన జనంతో అన్నారాయన.

''కొమురయ్యా! మనూరికి గాంధీజీ వస్తున్నారు''

''గాంధీగారండీ?''

''అయ్..''

కొమురయ్యకి, అతని పక్కనున్న ఇద్దరికీ బాపూజీ గ్రామానికి రావడం విశేషమని అర్థమైంది. మిగతా గ్రామస్థులు కారునీ, ఆగంతకుల్నీ మార్చి మార్చి చూస్తున్నారు.

''కొమురయ్యా, వారిని మనింటికి తీసుకువెళదాం''

''అయ్.. రండయ్యాగారు, సిన్న పల్లెటూరండి మాది'' అందరూ కొమురయ్య ఇంటివేపు నడిచేరు. వాళ్లని చూసి అరుగుల మీంచి, వీధిలోకి వచ్చీ పిల్లలు పెద్దలూ పలకరిస్తున్నారు. కొమురయ్యా, మేష్టారు గాంధీజీ వస్తున్నారని చెప్పుకుంటూ ఇంటివైపు నడిచారు. మేష్టారు తెలుగులో ప్రసారం చేస్తున్న వార్త విని ఎవరూ ఆనందంతో మూర్ఛపోవడం, మాటపడిపోవడం లేదని గమనించారాయన. ఆడవాళ్లు తలుపుల వెనకే ఉండి పోయారు. చిన్న పెంకుటిల్లు కొమురయ్యది. అతనుకాక ఊరేగింపుతో వచ్చిన ముగ్గురు గ్రామ పెద్దలు, ఆగంతకులు ఇంటి ముందరి తాటాకు

## రజనీతో మళ్ళీ శ్రియ

*''వాజీ..వాజీ..రారా నా శివాజీ'' అంటూ అటు రజనీని, ఇటు యువతని ఇట్టే కట్టి పడేసిన శ్రియకు, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్, సూపర్ స్టార్ రజనీ కాంబినేషన్‌లో వస్తున్న 'రోబో' చిత్రంలో నటించే అవకాశం దక్కనుంది. ఇప్పటికే ఆ స్థానంలో అందాల సుందరి ఐశ్వర్య నటించనుందని అంతా అనుకున్నారు. అయితే అందాల భామకు రానున్న సంవత్సరం వరకు బోలెడు ఆఫర్స్ వున్నాయిట! తను కూడా రజనీ సరసన నటించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని చెబుతూ వచ్చినా, డేట్స్ కుదరట్లేదని వాపోయినట్టుగా సమాచారం. దీంతో శంకర్ ఆలోచనలో పడ్డాడు. 'బాబా' సినిమా నుంచి ఐశ్వర్యను తన సరసన నటించమని రజనీ అంటున్నా, అది ఇప్పటివరకూ వీలుపడలేదు. శంకర్ కూడా ప్రతి సినిమాకు ఐశ్వర్యను హీరోయిన్‌గా నటించమన్నాడు కాని బాలీవుడ్‌లో బిజీ వల్ల ఐశ్వర్య నటించడం కుదరలేదు. 'జీన్స్' తరువాత ఐశ్వర్య శంకర్ డైరెక్షన్‌లో నటించింది లేదు. ఇప్పుడు రోబో చిత్రంలో కూడా ఇదే పరిస్థితి!!*

పందిరి కింద వేసిన మంచాల మీద కూర్చున్నారు. సూరిపండూ, నాగేంద్రం బావమరిదీ, చిన సత్తిరాజూ, కొమురయ్య గ్రామపెద్దలు. వాళ్లయిదుగురికి తరుచుగా మేష్టారు వార్తలు చెబుతూండడం, పత్రికలో విశేషాలు చదివి వినిపించడం పరిపాటి. అందువల్ల వాళ్లకి మాష్టారి ఉత్సాహం అంటుకుంది.

''ఆయ్..మరి గాంధీ గారొత్తున్నారంటే మాటలేటండి''

''అరిది రాయమంద్రం కాదు గదండీ?''

''నాగేంద్రం, వారు ఉత్తర హిందుస్థానంలో ఉంటారు గానీ, ఆ మహానుభావుడు మనూరు వస్తున్నాడంటే మనం వారి కాళ్లు కడిగి మరీ దణ్ణం పెట్టాలన్న మాట''

చుట్టూరా జనం నుంచుని ఉన్నారు. ఎవరో కొత్త వ్యక్తి ఊళ్లో కొస్తున్నాడని వారికి స్పష్టంగా అర్థమైంది. రామచంద్రం గారు గొంతు సవరించుకుని అన్నారు.

''కొమురయ్య గారూ, బాపూజీ ఆవలెల్లుండి, అంటే సరిగ్గా రెండు రోజుల్లో మీ ఊరు వచ్చి మిమ్మల్ని పలకరించి కాసేపు కూర్చుని వెళ్లిపోతారు''

''అంటే.. ఎందుకండీ?''

''బాపూజీకి గ్రామాలంటే ప్రాణం. అందులో ఈ ప్రాంతాల్లో ఆరోగ్య పరిస్థితులూ, వైద్య సౌకర్యాలూ సరిగా లేవని విని మిమ్మల్ని పలకరించి వెళదామని అనుకుంటున్నారు''

''ఆయ్, మంచిదే గదండీ''

''మంచిదేగాదు. సాక్షాత్తు మన కోరుకొండ నరసింహస్వామి వస్తే ఎంతో ఇదీ అంతే'' అన్నారు రామచంద్రరావుగారు. అది విన్న జనంలో ప్రత్యేకంగా ఎటువంటి కదలిక లేదని గమనించిన ఆయన కొంచెం నొచ్చుకున్నారు. నాగేంద్రం ఏమీ అనలేదు గానీ చినసత్తిరాజు అన్నాడు.

''అంటే, అయనగారికి భోజనాలు గట్టా.. ఆరు బేమర్లాండి. కోణ్ని గట్టా కొయ్యమంటే తప్పదను కోండి. అంటే తెలవక అడుగుతున్నానండి''

నర్సింహమూర్తి గారికి కొంచెం కోపం వచ్చింది.

''ఒరేయ్ సత్తిరాజూ, ఆ మహానుభావుడు ఇక్కడ భోజనానికి కాదు రావడం. సుబ్బయ్యా, బులినాయుడూ వాళ్లని ఓదార్చి వెడదామని. స్త్రీలకు రెండు మంచి మాటలు చెప్తారు. పైగా ఆయనెవరనుకున్నావు? కోళ్లూ అవీ తినరాయన''

నాగేంద్రం అన్నాడు. ''భోజనం కాదుగాని రాజూ ఒక మహానుభావుడు ఈడికి రావడం ఇదన్న మాట. అంతే గదండీ?'' ఎందుకో కేశవలాల్ చిరునవ్వు నవ్వాడు. మళ్లీ రామచంద్రం గారన్నారు.

''మరి అదీ సంగతి. బాపూజీ భోజనం చెయ్యరు. మీ ఊరు చూస్తారు. ఊరు కాస్త శుభ్రం చేయండి. మేష్టారూ, పిల్లలంటే బాపూజీకి ప్రాణం. స్కూలుకి కూడా వస్తారు''

''మహద్భాగ్యం''

కేశవ్‌లాల్ హిందీలో అన్నాడు.

''ఇది చరిత్రలో మిగిలిపోయే ఘట్టం. పూజ్య బాపూజీ మనం గ్రామం వచ్చి మనతో మాట్లాడేరని మీ మనవలకీ, మునిమనవలకీ చెప్పుకుంటారు. ఇదంతా మీ సౌభాగ్య విశేషం'' అని మాష్టారు తెలుగులో చెప్పారు.

''సాయంకాలం వస్తారాయన.. ఆ.. మాష్టారూ, ఈ గ్రామంలో హరిజనులు లేరా?'' సమాధానం కొమురయ్య చెప్పేడు.

''ఓ పదిహేను కొంపలుంటాయండీ. ఏటి దగ్గిర్లెండి. ఆళ్ల గొడవెందుకండి?''

''అన్నన్నా అలా అనకండి. హరిజనుల్ని అంటరానివాళ్లుగా చూడరు బాపు. వాళ్లని అందుకే హరిజనులన్నారు. వాళ్లూ మనలాంటి మనుషులే. మనుషుల్లో ఈ భేదాలుండకూడదు. భగవంతుడికి అందరూ ఒకటే గదా''

సూరిపండు అన్నాడు. ''అయన్నీ మాకెందు కండీ? మీరు పెద్దోలు''

మాష్టారు సూరిపండుని కళ్లతో వారిస్తూ వివరణ చేశారు.

''సూరిపండూ, వారు ఏమంటున్నారో నీకర్థం కాలేదు. నేను తరువాత చెప్తాలే. అయ్యా రామచంద్రం గారూ మీరు సాక్షాత్తు దేవదూతల మల్లే దయచేశారు. ఏం చెయ్యాలో ఆజ్ఞాపించండి. మేం చేస్తాం. అంతా ఒకటే మాట మీద వుంటాం''

''మాకు పెద్దోరండీన. మరి ఆయనగారేటంటే అదే'' అన్నాడు నాగేంద్రం. అందరూ తలూపేరు. ఈలోగా మజ్జిగలు తెచ్చారెవరో.

''మంచిది. అయితే బాపూజీ హరిజనుల్ని కలిసి మాట్లాడతారు. వారురాగానే వీళ్లని కూడా ఆదరంగా పిలవండి'' మరో పది నిమిషాల పాటు రామచంద్రం గారు గాంధీజీ పర్యటన వివరాలు చర్చించి లేచారు. లేస్తుండగా ఈశ్వర్రావుగారు బులినాయుడుగారింటికి వెడదామన్నారు. తల వెనక్కి తిప్పి చూశారు మేష్టారు. బులినాయుడు వెనగ్గా నుంచుని ఉన్నాడు. మేష్టారు తలూపగానే దగ్గరికొచ్చేడతను.

''నాయుడూ, ఒకసారి మీ ఇంటికి వెళ్లి వెడతామంటున్నారు వారు''

క్షణం సందేహించి దారితీశాడు నాయుడు. గదిన్నర పెంకుటిల్లు నాయుడిది. ముందు పల్చబడిన తాటాకు పందిరి మీదికి పచ్చటి తీగ ఏదో బాగా అలుముకుంటోంది. అందరూ పందిరి ఇవతల ఆగిపోయేరు. రెండు కోడిపిల్లలు కంగారు పడి ఇంటి వెనక్కి పరుగెత్తాయి. తలుపు నెట్టేరు బులినాయుడు. లోపల చీకటిగా వుంది. నాయుడు ఇల్లాలు చాప మీద ఒత్తిగిలి పడుకుని నిద్రపోతోంది. తలుపు తీసిన లేత వెలుగు ఆమె మీద పడుతోంది. నిశ్శబ్దంగా వెనక్కి తిరిగి వెంకట సుబ్బయ్య ఇంటికి బయలుదేరారందరూ. కుర్రాళ్లిద్దరూ ముందుకెళ్లి చెప్పేరు. సుబ్బయ్య భార్యని ఓదార్చడం వాళ్ల వల్ల కాలేదు.

అందరూ కారు దగ్గరికి వెళ్లారు. స్కూలు మానేసి ఉన్న ముగ్గురు పిల్లలు కారు చుట్టూ చేరారు. అందరికీ నమస్కరించారు ఆగంతకులు. దుమ్ము రేపుకుంటూ వెళ్లిపోయింది కారు. అందరూ రచ్చబండ మీద కూర్చున్నారు.

''ఏటంటారిదంతా?'' అన్నారెవరో.

''నే చెప్పేది జాగ్రత్తగా వినండి. రెండ్రోజులు కూడా సమయం లేదు. ఉన్న నాలుగు వీధులూ ముందు శుభ్రం చేయించండి. గాంధీగారికి మనమేమీ ఇవ్వక్కర్లేదు. కాసిని జాంపళ్లూ, అరటి పళ్లూ పెడదాం. ఏం? బాపూజీ తీసుకుంటే సంతోషం''

గొల్ల కోటయ్య మేష్టార్ని ఆపి అన్నాడు, ''కాదండీ, ఇంతకీ బాపన్నగోరూ గాంధీగోరూ ఒత్తన్నారన్నమాట. అంతేనంటారా? ఒచ్చీ కుంచేపు కూకుని మంచీసెడ్డా మాటాడీ ఎల్తారన్న మాట'' మాష్టారు పెద్దగా నవ్వేరు.

''చంపేశావురా బాబూ, బాపన్నా గారు, గాంధీగారూ ఒకటే. బాపన్న గారు కాదు. బాపు. అంటే తండ్రి అని అర్థం. మనదేశ ప్రజలందరికీ తండ్రిలాంటివాడన్నమాట''

''ఆయ్, తెలవలేదండీ మరి'' కోటయ్య కూడా నవ్వుకున్నాడు.

మళ్లీ మాష్టారే అన్నారు. ''గాంధీజీ ఎప్పుడూ మేకపాలే తాగుతారు'' కోటయ్య సంతోషంగా తలూపాడు. ''ఇపుడు దేశాన్ని పాలించే తెల్లదొరలకి ఆయనంటే భయం''

''అయి బాబోయ్''

''ఆ..మరదే..అటువంటి గొప్ప వ్యక్తి ఆయన'' నాగేంద్ర ఇంక ఉండబట్టలేకపోయాడు.

''అవుననుకోండి. ఈ మాలోళ్ళ గొడవేటండీ! ఆళ్లందర్నీ ఈడకి రప్పింతారా?'' కొమురయ్య సాభిప్రాయంగా తలూపాడు.

''అదలా ఉంచండి, తరువాత మాటాడదాం''

''మరి గాంధీ గారు బేమర్లంటారా, కాపులా?''

''సత్తిరాజూ, నేను బాపూజీ గురించి రేపు సవివరంగా మీ అందరికీ చెప్తాను. మనమందరం ఆయన రాగానే ఏం చెయ్యాలి, ఎలా చెయ్యాలి, ఇదాలోచించాలి. చాలా క్రమశిక్షణగా ఉండాలి సుమా. ఆడవాళ్లందరిని పోగేసి ఓ సారి మాట్లాడాలి. ఏం! మీరు కంగారు పడకండి. నేనున్నాను కదా, నేను చెప్తాను''

* * *

ఆ రోజూ ఆ మర్నాడూ నర్సింహమూర్తిగారు ఏదో ఆవహించినట్టు పనిచేశారు. ఆ రాత్రి ఇంటికి వెళ్లి, కాళ్లు కడుక్కుంటూ కాసేపట్లో పేలిపోయే బుడగలాగా '' ఏవేవ్ గాంధీజీ వస్తున్నారు'' అని కేకేశారు. గాంధీజీని చూడ్డం, ఆయనతో మాట్లాడ్డం అనే ఆయాచితమైన అదృష్టం ఆయన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఆ మధ్యాహ్నం అంతా ఉన్న పదిమంది పిల్లలకీ గాంధీజీ గురించి చెప్పేరు. చెప్పక ముందూ, చెప్పిన తరువాత కూడా పిల్లలు మామూలుగానే వున్నారు. బాపూజీ

వచ్చేరోజు అందరూ శుభ్రంగా తలస్నానం చెయ్యాలి, తలకి నూనె పెట్టుకుని సరిగ్గా దువ్వుకుని రావాలి. రెండుళ్ళ పిల్లలందరూ రెండు వరుసలుగా నిలబడి గాంధీజీ కారు దిగగానే 'గాంధీజీకి జై' అని మూడు సార్లు అనాలి. రెండు చేతులు కలిపి నమస్కారం చెయ్యాలి. స్కూలు చుట్టూరా ఎక్కడా కాగితం ముక్కగానీ, చెత్త గానీ ఉండకూడదు.

సాయంత్రం కొమురయ్య ఇంటి దగ్గర దరిదాపు ఊరంతా దిగింది. నర్సింహమూర్తిగారు గాంధీజీ గురించి అరగంట మాట్లాడారు. హరిజనోద్ధరణ, సత్యాగ్రహం, హరిజనుల ఆలయ ప్రవేశం వంటి ఎన్నో ఉదహరించారాయన. శ్రద్ధగా విన్నారంతా. ఆయన చెప్పిన విషయాలు రెండే స్పష్టంగా అర్థమయ్యాయి. ఒకటి గాంధీజీ గొప్పవాడనీ, రెండోది అంటరానితనం ఆయన ఒప్పుకోరని. ఉపన్యాసం విని కొందరు వెళ్లిపోయారు. ఇంక ఆడవాళ్లు మిగిలారు. రేపు వాళ్లతో మాట్లాడాలి. ఆలోచనల్లోంచి తేరుకుని చూసేసరికి కొమురయ్య వాళ్లూ ఉప్పు సత్యాగ్రహం గురించి విన్న వైస్రాయిల్లా మొహాలు పెట్టారు. క్షణం చూసి మేస్టారే అడిగేరు.

''ఏమిటి ఆలోచనల్లో పడ్డారు'' ఆయన వైపు ఇబ్బందిగా చూసి మొత్తానికి కొమురయ్య అందరి తరుపునా మాట్లాడాడు.

''అయ్..అంతా బాగానే వుందనుకోండి. ఇప్పుడు, మహానుభావుల్ని సూట్టం మాట్లేటండి?''

''అదే అంటున్నాను''

''అయ్.. ఏంటంటేనండి. పోనీ వారిని మళ్లీ ఓపాలి రమ్మంటే బావుంటుందేమో సూడండి''

నర్సింహమూర్తికి మతిపోయింది.

''ఏమిటీ గాంధీ గారిని మరోసారి రమ్మందావా?''

''ఇపుడు వారొచ్చి ఈడికి మాలోళ్ళందర్నీ గుడికాడికి రమ్మంటే కుదురుద్దేంటండి! వారుగొప్పోరేననుకోండి..కాదంటావేటండి. ఈడ పద్ధతులున్నాయి గదండి మరీ. మరి మీరే చెప్పాల''

మేస్టారికి కాస్త ఊపిరందింది.

''అదా మీ సమస్య? హరిజనుల ఆలయ ప్రవేశం అంటే వారు ఇక్కడికొచ్చి అదేమీ చెయ్యరు. అంటరానితనం తప్పని చెప్తూ ఇది కూడా న్యాయం కాదంటారు గాంధీజీ. సరే. మీకేం భయం లేదు. అదేం జరగదిక్కడ. ఏవంటారు?''

''మీరలాగంటే ఇంక అంతేనండి''

''హరిజనవాడకి ఎవర్నైనా పంపించాలి. బాపూజీ హరిజనులతో మాట్లాడుతానంటున్నారు''

''మనకి బాధేముందిలెండి, వారిని వెళ్లి రమ్మంటే సరి'' అన్నాడు సూరిపండు. మాష్టారికి ఏం చెప్పాలో అర్థం కాలేదు. ఆలోచనలో పడి చివరికి అన్నాడాయన, ''వారిని అక్కడికి వెళ్లండని చెప్పడం మర్యాద కాదు. హరిజనులనే కొందర్ని పిలిపించడం మంచిది''

''అదేనండి మరి. అది పద్ధతికాదు గదండి''

ఏమనుకున్నాడో గొల్ల కోటయ్య సమాధానం చెప్పాడు. ''అదిగాదురా సూరిపండు, నేనో మాటంటాను, ఆలకిస్తావా?''

''చెప్పవో, నీకంటే నేట్రా?''

''బాపన్నగోరు మాలోల్లు కావాలంటున్నారు. వీరు ఆడకేనా వెళ్లాలా, వాళ్ళీడికైనా రావాల. అందుకనీ ఈ గొడవెందుకు ఈయన ఆడికీ లేదు వాళ్ళీడికీ లేదెహె. ఏటంటే మాలోళ్లని రమ్మని ఇస్కూలవతల కూర్చోబెట్టండి. బాపన్నగారు ఆడకెళ్తారు. ఏట్రా? వారెంట పదడుగులు మనం ఎల్తాం'' అందరికీ వెంటనే నచ్చింది. నర్సింహ మూర్తి గారికి మతిపోయి కోటయ్య వైపు చూశారు. కోటయ్య కొంచెం సిగ్గుపడి అన్నాడు.

''తప్పంటారా?''

''నీ మొహం. తప్పుగాదు సరిగదా మంచి పరిష్కారం చూపించేవు. అలా చేద్దాం. మీనమేషాలు లెక్కపెట్టడానికి సమయం లేదు. ఉదయమే ఎవర్నైనా వాళ్లకి కబురు చెప్పి ఆవలెల్లుండి సాయంకాలం స్కూలవతలకొచ్చి కూచోమనండి''

''కాత్తంత కల్లాపి చల్లమని ఆడంగులకి చెప్పాలి. నాలుగ్గదులు సుబ్రంగుండాల మరి''

''సత్తిరాజూ ఆ శుభ్రం పనులు నువ్వు చూసుకో. రచ్చబండ దగ్గర కూడా బాగు చేయించు''

''అయ్''

''మరి నేను బయల్దేరతాను. త్వరగా చీకటి పడుతుంది'' అంటూ లేచారు మాష్టారు. అందరూ తలూపారు. ఆయన లేచి స్కూలు వేపు బయల్దేరారు. సైకిలక్కడే వుంటుంది. ఆయనతో పాటు నడుస్తూ కోటయ్య స్కూలు వరకు వచ్చేడు. ఆయన సైకిలు తీస్తుండగా అడిగాడు.

''మరి మన బాపన్నగోరు బేమర్లాండి?''

''కాదు. మనం కోమట్లంటాం చూడు. ఆ కులం''

''అయ్.. ఇంటికాడ యాపారం గట్టా ఉందన్న మాట''

''అదేం లేదు. ఆయనకేవీ లేదు. జీవితాన్ని దేశానికి అంకితం చేశారు''

''అయ్. అంతేగదండి మరి. ఉంటానండయ్యా''

నిజానికి బాపూజీ వ్యాపారం మానేసి దేశం కోసం తిరగడం కోటయ్యకి అంతగా నచ్చలేదు.

మర్నాడు పదకొండు దాటింతరువాత నర్సింహమూర్తి పిల్లలందరిచేత 'గాంధీజీకి జై' అనిపించగలిగేరు. ఊళ్లో చిన్న పిల్లల్ని కూడా పిలిపించి అందర్నీ రావిచెట్టు దగ్గరికి తీసుకెళ్ళారు. ఎత్తుల ప్రకారం రెండు వరుసల్లో నిలబెట్టి గాంధీజీ రాగానే ఏం చెయ్యాలో చేసి చూపించారు. అదయ్యేసరికి నిజంగానే తలపోటు వచ్చిందాయనకి. కుర్రాళ్లందరూ గాంధీకి జై అని అరుస్తూ స్కూలుకి పరుగెత్తారు. అప్పుడు విచారించారు నర్సింహమూర్తిగారు. పిల్ల వెధవలెవరూ జీ అనలేరు. బాపుకీ జై నేర్పవలసింది. ఊళ్లోకి నడిచారాయన. సూరిపండు ఇంటి పక్క సందులోంచి బయటపడి రామాలయం దగ్గరికి వెళ్లాడాయన. నాలుగైదు ఆకాశాన్నంటే చింతచెట్లు, పక్కనే ఇటుకలతో ఎప్పుడో కట్టిన చిన్న రామాలయం ముందు ఆడంగులందరూ నుంచునీ కూచునీ కబుర్లు చెప్పుకుంటున్నారు. మాష్టార్నీ చూడగానే అందరూ మాటలు ఆపి లేచి నించున్నారు. వెళ్లి ఆలయం మెట్ల మీద కూర్చున్నారాయన. నోరు విప్పేలోగా సత్తిరాజు హరిజన వాడకి పంపిన మనిషివచ్చేడు. మొహం తువ్వాల్తో తుడుచు కుంటూ చెప్పేడతను.

''అయ్, మాలోళ్లకాడికెళ్లేనండి. కేకేసేనండి. ఒచ్చేత్తామన్నారండి. ఇస్కూలు అవతలగా కూకోమన్నానండి''

''ఏం చెప్పావు?''

''అదేనండి. గాంధీ గారని చెప్పేనండి, ఆళ్లకి తెల్లేదండి. వారు మహానుభావుడొరే, దేవుళ్లాటో రన్న మాట. మేకపాలుచ్చుకుంటారు. భోజనం గట్టా చెయ్యరన్నానండి. అంతే గదండి''

గాంధీజీ జీవితాశయాన్ని ఒక్క వాక్యంలో కుదించేసరికి మాష్టారికి ఎక్కడలేని నీరసం వచ్చింది. ''సరే పో'' అనగలిగారాయన. ఆడంగులందరి వైపు ఒకసారి చూసి మేష్టారు గాంధీజీ గురించి, స్త్రీ విద్య గురించీ, స్త్రీల ఆరోగ్య రక్షణ గురించి బాపు అభిప్రాయాల్ని వివరించేరు. అందులో గాంధీజీ పేరు తెలిసిన మహిళలు నలుగురున్నారు. మొత్తానికందరూ ఒక మహాత్ముడు, ఒక సాధువు గ్రామం వస్తున్నాడని సంతోషించేరు. (అంటే వారు సాధుగారన్నమాట. భక్తులు, అడవిలో కూసుని తపస్సులు గట్టా చేసేవారు)

''గాంధీజీకి ఇష్టమైన భజనపాట ఒకటి రెండు వాక్యాలు మీరు నేర్చుకుని ఆయన రాగానే పాడాలన్నమాట'' అన్నారు మేష్టారు. వెంటనే ఆడవాళ్లందరూ కొంగులు నోట్లో పెట్టుకుని నవ్వి ''మాకు పాట్లేటండీ'' అన్నారు. అందులో కాస్త చనువున్న చుక్కాల నర్సమ్మ అంది. ''మాకు పాటలు రావండి మరి. అందులో వారెవరో పెద్దోళ్ల ముందు పాట్టం చేతగాదండి''

''నే చెప్పేది కాస్త వినండి. ఇది మామూలు దేవుడి పాట. రాముల వారి మీద పాట నర్సమ్మా. అది గాంధీజీకి ఇష్టమైన పాట. పాట పూర్తిగా పాడమనడం లేదు. రెండు వాక్యాలంతే. నేను పాడి వినిపిస్తాను. ఇంకోటి, మీరందరూ కలిసి పాడాలి గనుక భయంలేదు. ఏం? నేను పాడి వినిపిస్తాను''

నర్సింహమూర్తిగారు 'రఘుపతి రాఘవ రాజారాం' పాడేరు. రెండు వాక్యాలే నాలుగు సార్లు పాడారు. ముందు ఆడవాళ్లందర్నీ మూడు వరుసల్లో నిలబెట్టి పాట సాధన చేయించారు. చివరిగా వాళ్లతో గొంతు కలపడం మానేసి వినడానికి సిద్ధపడ్డారాయన. మళ్లీ ఒకసారి గొంతు

సద్దుకుని, తలలు వంచుకుని మొదలు పెట్టారు. ''ఆ ఆ ఆ రగుప్రతి రాగవ రాజేరాం, పత్రీత..'' రెండు నిమిషాల తరువాత మేష్టారికీ తాను ఏదో మెత్తటి ద్రవం, ఘనం గాని గుంటలో కూరుకుపోతున్నట్టని పించింది. ఒక పాటలో రెండే వాక్యాలు ఇంతమంది ఇన్ని రకాలుగా, ఇన్ని అర్థాలతో శృతులతో పాడగలరని ఆయన ఊహించలేదు. ముందు చుక్కాల నర్సమ్మ ఆలో దీర్ఘం తీసి రగుప్రతి అనగానే వెనక వాళ్లందరూ రాజీరాం అని అందుకుంటున్నారు. కాసేపు సాధన అయిం తరువాత మొగుళ్లకి అన్నం పెట్టుకోవాలంటూ అందరూ వెళ్లిపోయారు. మాష్టారు కాళ్లీడ్చుకుంటూ స్కూలుకి వెళ్లిపోయారు. భోజనం ధ్యాసే లేదాయనకి.

సాయంకాలం మరి కాసేపు పాట సాధన అయిం తరువాత నాలుగు వీధులూ తిరిగి వచ్చారు నర్సింహమూర్తి. అద్దంలా కాకపోయినా మొత్తానికి వీధులు బాగానే వున్నాయి. ఊరి మొదట్లో ఉన్న రెండు ఆముదం వీధి దీపాల్ని ఎవరో శుభ్రం చేశారు. రావి చెట్టు దగ్గిర కూడా శుభ్రంగానే ఉంది. పిల్లలకి నిన్నటి నుంచి గాంధీజికి బదులు బాపుకీ జై నేర్పించారు. పాట కూడా రఘుపతి రాఘవ రాజారాం వంటిదే తయారైంది. మళ్లీ చాలా మంది సాయంకాలం రావిచెట్టు దగ్గిర సమావేశమయ్యారు. నర్సింహమూర్తిగారి ఉత్సాహం, భక్తీ, ఉద్వేగం మొత్తానికి చాలామందికి సోకింది. మర్నాటి సాయంకాలం గ్రామంలోకి అడుగు పెట్టబోయే మహనీయుడి కోసం తెలిసో తెలియకో అందరూ పండగ ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు.

''మరి బాపన్నగారు ఈణ్నే కూకుంటారంటారా?'' రచ్చబండని చూపిస్తూ నత్తు సవరించుకుంటూ అడిగాడు గొల్ల కోటయ్య.

''ఇక్కడే అంటే దాని మీద కాదు. స్కూలు కుర్చీలు రెండు తెప్పిస్తాను. టేబుల్ కూడా వుంది. బాపూజీ మరొకరు కూచుంటారంతే. అందరికీ కుర్చీలు మన దగ్గిరెక్కడున్నాయి?'' అన్నారు మేష్టారు. మర్నాటి కార్యక్రమాన్ని అందరూ మరోసారి గుర్తు చేసుకున్నారు.

* * *


సాయంకాలం నాలుగవుతోంది. అడవి చీకట్లు సందేహిస్తూ గ్రామం వేపు పరుచుకుంటున్నాయి. రావి చెట్టు దగ్గిర పిల్లలు అప్పటికే వరుసగా నిలబడి కాళ్లు నెప్పులనీ, ఒంటేలు పోసుకోవడానికనీ వెళ్లి తీరిగ్గా వస్తున్నారు. ఆడవాళ్లు ఒక పక్కా ఊరి మగవాళ్లు ముందు వైపు నిల్చుని వున్నారు. పాతిక మంది చిన్నా పెద్దా హరిజనులు రావడం చూశాడు సత్తిరాజు. వెంటనే మనిషిని పంపించి వాళ్లు ఎక్కడ ఆగాలో చెప్పి రమ్మని పురమాయించాడు. అప్పటికి వాళ్లని అందరూ చూశారు. కానీ కారు దిగిన వాళ్లకి అక్కడ నుంచున్న జనం కనిపించే అవకాశం లేదు.

''అసలియ్యాలికి వత్తారంటారా?'' అన్నారెవరో.

''వారు మాట ఇచ్చిన తరువాతను హరి మీద గిరిపడ్డా వచ్చి తీరతారు. పైగా మరి వారొస్తుంటే ఆపి దర్శనం చేసుకుని మరీ విడుస్తారు. అవునా!'' అన్నారు మాష్టారు. ఇది అందరికీ సబబుగానే కనిపించింది. గొల్ల కోటయ్య దూరంగా వెళ్లి చుట్ట వెలిగించి, కొప్పులో పెట్టుకున్న పువ్వుని తడిమి చూసుకున్నారు.

''ఒచ్చేత్తున్నార్రా'' అరిచారెవరో.

దుమ్ము లేపుకుంటూ కారు వస్తోంది. కుర్రాళ్లందరూ సర్దుకుని కూచున్నారు. ఆడంగులందరూ ఒక అడుగు వెనక్కి వేసి కొంగులు పూర్తిగా కప్పుకుని చూశారు. ఎర్రటి ధూళి మేఘాల్ని విస్తరిస్తూ కారు నెమ్మదిగా రావి చెట్టు పక్కగా ఆగింది. మేష్టారూ, మరో పది మంది సభక్తికంగా కారు వైపు వెళ్లేరు. ముందు కేశవ్‌కుమార్, రామచంద్రరావు గారూ, ఈశ్వర్రావు గారూ కారు దిగి బయటపడేలోగా కర్ర బయట పెట్టి ఒక్క అంగలో కారు పక్కన వచ్చి నిలబడ్డారు గాంధీజీ. ముందు ఆ పెద్ద చెవి నుంచి ఈ పెద్ద చెవి కలుపుతూ విశాలంగా నవ్వేరాయన. అసంకల్పితంగా అందరూ రెండు చేతులూ ఎత్తి దణ్ణం పెడుతూ నిలబడిపోయారు. క్షణంలో తేరుకున్నారు మాష్టారు. వంగి, బాపూజీ కాళ్లకి నమస్కరించి లేచి నిల్చున్నారు. ఆయన కళ్లు చెమర్చాయి. ఆయన వెనక నుంచున్న పది మందీ చటుక్కున బాపూజీ పాదాలు స్పృశించారు. మళ్లీ ఓ





## నా ఆరోగ్య రహస్యం మా ఆవిడ

దర్శకులలో ఎవరు అత్యధిక పారితోషికం పుచ్చుకుంటారు? అని అడిగితే టక్కున చెప్పే పేరు దర్శకుడు శంకర్‌ది. ఇండియాలో అత్యధిక పారితోషికం తీసుకునే దర్శకుడిగా శంకర్‌కి పేరు వుంది. ఒక సినిమా విజయవంతం కావడానికి దర్శకుడిగా ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటానో నా ఆరోగ్య విషయంలో కూడా అంతే జాగ్రత్తగా వుంటాను అంటున్నారు దర్శకుడు శంకర్. శివాజి సినిమా అప్పుడు చేసిన డైటింగ్‌ని ఇప్పటికీ పాటిస్తున్నాని ఆయన చెపుతున్నారు. డైటింగ్ చేయడం వలన కొన్ని కిలోల బరువు తగ్గాను, చురుకుతనం పెరిగింది. దానితో అలానే కంటిన్యూ అయిపోతున్నాను. ఇప్పుడు నేను పూర్తిగా శాకాహారినైపోయాను. ఒకప్పుడు నాన్‌వెజ్ అంటే ఇష్టంగా తినేవాడిని. ఇప్పుడు వాటి వాసన కూడా చూడడం లేదు. నాతో పాటు ఇంట్లో అందరూ దాదాపుగా శాకాహారులుగా మారిపోయారు. నా డైట్ విషయంలో నా కన్నా నా భార్య చాలా ఖచ్చితంగా వుంటోంది. భోజనంలో తప్పని సరిగా కూరగాయలు వుండే విధంగా ముందే ప్లాన్ చేస్తోంది. దీనికి తోడు బయట ఫుడ్ నాట్ అలౌడ్. ఇంటినుంచి భోజనం రావాల్సిందే. తను స్వయంగా వంట చేసి పంపిన భోజనాన్నే తినాలన్న రూల్ కూడా పాస్ చేసేసింది. దాంతో హోటల్స్ బంద్. వాస్తవానికి నాకు రెడ్‌మీట్ అంటే ప్రాణం. దీనితో పాటు చేపలు, స్వీట్స్ కూడా చాలా ఇష్టం. ఇప్పుడు ఇవన్నీ నిషేధం. నా భార్య పూర్తిగా వెజిటేరియన్. మాంసాహారం ముట్టుకునేది కాదు. అయితే నాకోసం తను మాంసాహారం వండేది. అయితే ఇప్పుడు మాత్రం చాలా తక్కువ నూనె వేసి కూరగాయలను చేస్తోంది. వారంలో రెండు మూడు సార్లన్నా ఆకుకూరలు వండుతోంది. నేను ఇంత ఖచ్చితంగా డైటింగ్ చేస్తూ, ఇంత ఆరోగ్యంగా వున్నానంటే దానికి కారణం మాఆవిడే. ఈ క్రెడిట్ అంతా ఆవిడదే!

సారి అందరివైపు చూసి నవ్వుతూ ప్రతినమస్కారం చేశారు గాంధీజీ. కుర్చీలో కూర్చుని పిల్లలవేపు అప్పుడుచూశారాయన. ఆయనకి కనిపించకుండా చెయ్యి ఊపారు మాస్టారు. ముందు నోళ్లు పెగలకపోయినా మొత్తానికి పిల్లలందరూ బాపూకీ జాయ్ అని అరిచారు. ఆడవాళ్లకి మాత్రం రెండు దఫాలుగా నోరొచ్చింది. మేస్టారి సైగ చేసి ముందు పదిమందీ అలవాటు చొప్పున పాటకి ముందు ఆ.. అంటూ రాగం తియ్యగానే వెనక నుంచున్న వాళ్లు అందుకుని ''ప్రతీత పావన సీతారాం'' అన్నారు. గాంధీజీ పాట వినలేదు. మేస్టారు వినయంగా తనని పరిచయం చేసుకుని పక్కనున్న వాళ్లని పరిచయం చేశారు. కోటయ్యని చూసి కొప్పులో పువ్వుని ముట్టుకున్నారాయన. మేస్టార్నిచూస్తూ అడిగారు బాపు.

''మొన్న ఇక్కడ చనిపోయిన వారి తాలుకు ఎవరున్నారు?'' బులినాయుడు, వెంకట సుబ్బయ్య ముందుకు వచ్చి నుంచున్నారు. బాపు మరణించిన వారి వివరాలు అడుగుతున్నారు. మేస్టారు దుబాసీ. బాపన్న గారిని చూస్తూ మానులాగా నిలబడిపోయాడు కోటయ్య. మోకాళ్ల మీదికి కట్టిన పంచె, భుజం మీద శాలువా, చేతికర్ర, తనెప్పుడూ వినని భాషలో మాట్లాడే ఆ పరదేశిని చూసే కొద్దీ అతనికి తెలీకుండానే బలమైన భక్తి భావం ఏర్పడింది. కలరా గురించి అడుగుతూ బాపూజీ మరణించిన వారి కుటుంబాల్లో స్త్రీలని పిలిపించారు. సుబ్బయ్య భార్య, నాయుడు భార్యా, మరో ఇద్దరు స్త్రీలు ముందుకొచ్చేరు. కళ్లప్పగించి ఆయన్ని చూస్తూ, ఆయన్నీ సమీపించగానే బాపు లేచి వాళ్ల తలల మీద చెయ్యి వేసి ''ఎలా ఉన్నారు తల్లీ?'' అన్నారు. అనుకోకుండా పొంగిన కొండవాగులా ఆయన చేతులు పట్టుకుని గొల్లుమన్నారు వాళ్లు. వాళ్లని ఓదారుస్తూ ఇద్దరి భుజాల మీదా చేతులు వేసి పిల్లల వేపు నడిచారాయన. పిల్లల్ని వాళ్ల పాఠాల గురించీ, ఆరోగ్యం గురించీ అడిగి తెలుసుకున్నారు. ఊరి గురించీ, పొలాల గురించీ, పంటలు, పశుపోషణ గురించీ అడిగి తెలుసుకున్నారు. కోటయ్యని చూపించి ఈతను యాదవుడనీ గొర్రెల్నీ ,మేకల్నీ పెంచుతాడని చెప్పేరు.

''అచ్చా, యాదవులు నాకు తెలీకపోవడ మేమిటీ? మా సౌరాష్ట్ర అంతా వాళ్లే'' అన్నారు బాపు. ఊరి జనాభా గురించి వాకబు చేస్తూ వైద్య సదుపాయం, ఆయుర్వేద వైద్యులెవరైనా ఉన్నారా అని అడిగేరు. కనీసం ఆయుర్వేద వైద్యుణ్ని ఎవరినైనా ప్రతీవారం వచ్చే ఏర్పాటు చేసుకోండి'' అంటూ ''పిల్లల్ని ఆడా మగా తేడా లేకుండా చదివించండి. మన గ్రామాలు ఇలా వుంటే ఎలాగ? గ్రామాలే దేశానికి అన్నం పెడుతున్నాయి'' అన్నారు గాంధీజీ. క్షణం ఆగి ఆయనే చకచక ఊరివైపు నడిచారు. ఉన్న నాలుగు వీధులూ తిరుగుతూ సత్తిరాజు ఇంటివేపు తిరిగేరందరూ సత్తిరాజు మేనల్లుడే నాలుగేళ్లవాడు అరుగుమీంచి రోడ్డు మీదికి శ్రద్ధగా ఉచ్చపోస్తున్నాడు. హఠాత్తుగా జనం సందు మలుపు తిరగ్గానే కంగారు పడి కాళ్ళు తడిపేసుకున్నాడు. అయితే ఊరేగింపు ఎదురింటి వేపు వెళ్ళడంతో, మధ్యలో ఆపిన కార్యక్రమం వాడు పూర్తి చేశాడు.

ఇళ్ళల్లో ఉండిపోయిన ఆడవాళ్లతో ఎక్కువగా మాట్లాడారు గాంధీజీ. నీళ్లు కాచి చల్లార్చి తాగడం ఎంత మంచిదో పదిసార్లు వివరించి చెప్పారాయన. మొలకి ఉన్న వాచీ చూసుకుని ''పదండి'' అన్నారాయన. రావి చెట్టు దగ్గరికి వచ్చి నుంచున్నా రందరూ. ఎక్కువ మంది దడికట్టినట్టు నిల్చోవడం గమనించారు నర్సింహమూర్తిగారు. కొమురయ్య వాళ్ళూ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు. చటుక్కున బాపూజీ మేష్టార్నీ అడిగారు.

''మాష్టార్జీ, మీ ఊళ్లో హరిజనులు ఉన్నారా?'' అప్పటికే చీకటి పల్చగా ఊరును ఆక్రమించింది. గాంధీజీ ముందు నడుస్తుండగా జనం ఆయనకి కొంచెం వెనకగా నడుస్తున్నారు. చిరుచీకట్లోనీడల గుంపులా కూర్చున్నారు వాళ్ళంతా. దగ్గరికి రాగానే అందరూ లేచి నుంచున్నారు.

''దండాలండి బాపూ'' అన్నారు వాళ్లు. వాళ్ల వృత్తి గురించీ, ఆరోగ్యం గురించీ, కల్లు గురించీ అడిగారు గాంధీజీ. అందులో ముందు నుంచున్న ఇద్దరు పిల్లల్ని చూసి''మీ స్కూలుకి వీళ్లు రారు. అవునా?'' అన్నారాయన. అవునని తలూపారు మాష్టారు. ''వాళ్లు రావాలి'' అంటూ పిల్లల్ని దగ్గరికి పిలిచారు. వెనక దూరంగా నుంచున్న వాళ్లందరి గుండెలూ ఆగి కొట్టుకుంటున్నాయి. ఆయన ఎదుట నిల్చున్న వాళ్లకి ఊపిరి బిగుసుకుపోయింది. ఏం జరుగుతుందో తెలీడం లేదు.

మళ్లీ అందరూ రావి చెట్టు దగ్గరికి వచ్చేరు. అప్పటికి టేబుల్ మీదొక డజను అరటి పళ్లూ, కాసిని జామపళ్లూ తెచ్చిపెట్టారు. వాటిని పిల్లలకి ఇచ్చారు బాపు. గాంధీజీ అందరి వైపు చూస్తూ నమస్కరిస్తూ చటుక్కున వెనక్కి తిరిగి నాలుగంగల్లో కారు దగ్గరికి వెళ్లారు. అందరూ గాంధీజీకి నమస్కరిస్తుండగా కారు బయలు దేరింది. వేగం అందుకోగానే చీకట్లు గాలివాటున కారు రేపిన ఎర్ర దుమ్ము జనం మీదుగా ఊరి వేపు వెళ్లింది. పండగ అయిపోయింది. అందరూ నిశ్శబ్దంగా మళ్లీ పాత గ్రామంలోకి నడుస్తున్నారు. అప్పుడే ఊరి వీధి దీపం వెలిగింది. స్కూలుకి ఆవల అంతసేపూ నుంచున్న వాళ్ళంతా చీకట్లో కలిసిపోతూ వాడ వైపు బయలుదేరారు.

★